PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

బుధవారం 18-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 196 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## అసెంబ్లీ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

- ఆవిష్కరించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా
- సీఎం, పలువురు ప్రముఖులు హాజరు



తెలంగాణ శాసనసభ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అసెంబ్లీ ఆవరణలో వైభవంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, రాష్ట్ర ప్రముఖులు పాల్గొన్నారు.

## 30 వరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- మార్చి 19న ఉగాది పండుగ నాడు అసెంబ్లీకి సెలవు
- 20న అసెంబ్లీలో రాష్ట్ర వార్షిక బడ్జెట్ను ప్రవేశపెట్టనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ సమావేశాలను మార్చి 16 నుండి మార్చి 30వ తేదీ వరకు నిర్వహించాలని బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. సోమవారం నాడు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రసంగంతో సమావేశాలు ప్రారంభమయ్యాయి.

## ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందించడమే లక్ష్యం

- విజన్-2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్
- బయో ఆసియా సదస్సు రూ. 1700 కోట్లు హైడ్రాతో రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం - శాసనసభ ఉభయసభలను ఉద్దేశించి ద్వారా గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగం



రాష్ట్రంలోని ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేవిధంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ఉంటుందని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు సోమవారం నాడు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అంతకుముందు అసెంబ్లీకి చేరుకున్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఘన స్వాగతం పలికారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శాసనసభ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## స్త్రీనిధి కార్యకలాపాలపై మంత్రి సీతక్క సమీక్ష

అవినీతి, అక్రమాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



మహిళల ఆర్థిక స్వావలంబనకు ముఖ్య వేదికగా నిలిచిన స్త్రీనిధి సంస్థ కార్యకలాపాలపై పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క సోమవారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్త్రీనిధి ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు అందుతున్న రుణ సదుపాయాలు, వాటి పంపిణీ, తిరిగి చెల్లింపుల పరిస్థితి, సంస్థ పురోగతి తదితర అంశాలపై మంత్రి వివరాలు తెలుసుకున్నారు. అధికారులు సమీక్షలో వివరించిన ప్రకారం, గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో స్త్రీనిధి ద్వారా రూ.1947 కోట్ల రుణాలు పంపిణీ చేయగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025--26)లో ఇప్పటికే రూ.2064 కోట్ల రుణాలు మహిళా సంఘాలకు అందజేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కార్యాచరణ




- క్యూర్ పరిధిలో మొదటి విడత అర్హులకే ఇళ్లు, అక్రమార్కులకు చెక్
- నివాసంలో లేని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు నోటీసులు
- ఏప్రిల్ 30 వరకు గడువు
- అనర్హుల స్థానంలో అర్హులకు కేటాయిస్తాం
- క్యూర్ పరిధిలో హౌసింగ్ పై మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నంతో కలిసి మంత్రి పొంగులేటి సమీక్ష

## సీఎం అసమర్థత వల్లే నీటి హక్కుల్లో తెలంగాణకు అన్యాయం



తెలంగాణకు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని ప్రతిసారి ఎత్తిచూపుతున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గోదావరి, కృష్ణా జలాల హక్కుల్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని చెప్పారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం తెదేపా చేతిలో కీలుబొమ్మగా మారిందని ఆక్షేపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీడబ్ల్యూసీ మీటింగ్‌కు వెళ్లటం లేదంటూనే.. ఏపీ డిమాండ్లకు సంతకం చేసి వస్తున్నారని విమర్శించారు."ఇటీవల జరిగిన సీడబ్ల్యూసీ మీటింగ్ అజెండా మొదటి అంశం... పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు. అజెండాలో నల్లమల సాగర్ లేకపోతేనే మీటింగ్‌కు వస్తామని చెప్పి, తర్వాత వెళ్లిపోయి తెలంగాణను మోసం చేశారు. రాష్ట్రాల మధ్య గోదావరి జలాల పంపిణీయే జరగలేదని సీడబ్ల్యూసీ సమావేశంలో జీఆర్‌ఎంబీ చెప్పింది. జలాల పంపిణీ జరగలేదని జీఆర్‌ఎంబీ ఎలా చెబుతుంది? గోదావరిలో నీటి కేటాయింపులు జరగకపోతే.. ప్రాజెక్టులకు అనుమతి ఎలా ఇస్తున్నారు? గోదావరి బేసిన్‌లో వివిధ రాష్ట్రాలు చేపట్టిన 76 ప్రాజెక్టులకు అనుమతి ఎలా ఇచ్చారు? సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతోంది" అని హరీశ్‌రావు విమర్శించారు.

## తిలక్ వర్మను సత్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

సీఎం రేవంత్‌రెడ్డిని క్రికెటర్ తిలక్ వర్మ మర్యాదపూర్వకంగా కలిశాడు. టీ20 ప్రపంచకప్ తర్వాత హైదరాబాద్‌కు వచ్చిన తిలక్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి వెళ్లి కలిశాడు. రేవంత్‌రెడ్డి అతడిని అభినందించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వాకిటి శ్రీహరి, అజారుద్దీన్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌ను వీడుతున్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి?



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్‌ను వీడుతున్నట్లు మాజీ మంత్రి, సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి తన అనుచరులతో తెలిపారు. ఈ నెల 25న బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు సమాచారం. గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి జీవన్‌రెడ్డి సేవలందించారు. అయితే, రెండేళ్ల క్రితం పార్టీలో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో ఆయనకు పొసగడం లేదు. సంజయ్ కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి జీవన్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో ప్రాధాన్యం లేనందునే పార్టీని వీడుతున్నట్లు సమాచారం. జగిత్యాలలో భారీ సభ ఏర్పాటు చేసి గులాబీ కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది.

# పిహెచ్ డి పట్టా అందుకున్న ఉపాధ్యాయురాలు.

**- ఓయూ కెమిస్ట్రీ విభాగంలో సరిత కు డాక్టరేట్.**



మేకార్తి దినపత్రిక మార్చి 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఉస్మానియా యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కొరటికంటి సరిత డాక్టరేట్ సాధించారు. ప్రొపెసర్ కె.భాస్కర్ పర్యవేక్షణలో "డిజైన్, సింథసిస్, క్యారెక్టరైజేషన్, మాలిక్లర్ డాకింగ్ స్టడీస్ ఆఫ్ న్యూ నైట్రోజన్ బేస్డ్ అజోల్ డెరివేటివ్స్ అస్ యాంటీ బాక్టీరియల్ అండ్ యాంటీ క్యాన్సర్ యాక్టివిటీస్" అనే అంశంపై పరిశోధన చేయగా ఉస్మానియా విశ్వావిద్యాలయం సైన్స్ కళాశాల పరిధిలో కెమిస్ట్రీ విభాగంలో పరిశోదన చేయగా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు సరిత కు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేసినట్లు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆమె పీహెచ్‌డీ సాధించడం పట్ల పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు. కెమిస్ట్రీ విభాగంలో భార్య పి.హెచ్.డి పట్టా సాధిస్తే భర్త బందారం వెంకటేష్ గౌడ్ అదే ఉస్మానియా యూనివర్సిటీ నుండి 2023 సంవత్సరంలో తత్వ శాస్రం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. భార్య భర్తలు ఇద్దరు డాక్టరేట్ అవార్డు పొందడంతో గ్రామానికి గర్వకారణమని రాంపూర్ గ్రామస్థులు హర్షం వెలిబుచ్చారు.వీరిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఒక గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని విజయ తీరాలకు చేరాలన్నారు. అనంతరం డాక్టరేట్ సాదించిన భార్య భర్తలు సరిత - వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కష్టపడుతూ చదువును ఇష్టపడుతూ అనుకున్న గమ్యాన్ని సాదించామన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పైన అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం



మేకార్తి దినపత్రిక, మార్చి17 చందుర్తి మండల రిపోర్టర్.

ఈరోజు మూడపెల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా (నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్) ప్రకృతి వ్యవసాయం పైన అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతు నేస్తం కార్యక్రమం లో వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్ ద్వారా గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ప్రకృతి వ్యవసాయం ( నాచురల్ ఫార్మింగ్) గురించి క్లుప్తంగా మాట్లాడటం జరిగింది.ఇందులో భాగంగా చందుర్తి మండలం లోని తిమ్మాపూర్ గ్రామం లో ఎంపిక చేసిన 125 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయం పైన దృష్టి సారించాలని మరియు రసాయనాలను తగ్గించి సహజంగా ఉపయోగించే జీవామృతం, బీజామృతం, ఆవు పేడ, ఆవు మూత్రం వంటి సహజ ఎరువులను వాడుకోవాలని సూచించడం జరిగింది.ఇందుకు గాను 125 మంది రైతులకు భూసార పరీక్షల కార్డులు,ప్రకృతి వ్యవసాయం సమాచార కిట్స్ , క్యాలెండర్ వాటిని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ గారు, బిఆర్ సి ఆదర్శ్ గారు కృషి సఖీలు అనూష గంగాజల మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# కాకతీయ హైస్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే





మే కార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జ్ తాళ్ళ రవీందర్ రెడ్డి మర్చి 17

స్థానిక సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో హైస్కూల్లో నర్సరీ,ఎల్కేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది . ఇట్టి కార్యక్రమానికి (తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ) ముఖ్య అతిథిగా బి స్మాట్ స్టేట్ జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులకు నైతిక విలువలతో పాటు సంస్కృతి,సంప్రదాయాన్ని ప్రతిబింబింపజేసే కార్యక్రమాలను చేయడం అభినందనీయమని తెలిపారు.ఒక తరగతి నుండి మరో తరగతికి ఉత్తీర్ణత సాధించినట్లు ఒక సర్టిఫికెట్ను చిన్న తరగతుల్లోనే విద్యార్థులకు గుర్తింపునివ్వడం తోషదాయకమన్నారు.విద్యార్థులు మహనీయుల అడుగు జాడల్లో పయనించి గొప్ప వారిగా ఎదగాలని ఆకాంక్షించారు.విద్య నేర్పిన గురువులకు చదువుకున్న పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తేవాలని ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయులు,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో దారుణం నాలుగు నెలల గర్భవతిగా ఉన్న భార్యపై భర్త కత్తితో దాడి



మేకార్తి దినపత్రిక మార్చి 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కోరుట్ల మండలం మాదాపూర్లో ఈ ఘటన చోటుచేసుకుంది.పోలీసులు ప్రాథమికంగా తెలిపిన వివరాల ప్రకారం.. 8 నెలల క్రితం కోరుట్లకు చెందిన చిత్తరి హరిబాబు,మాదాపూర్కు చెందిన వైష్ణవి (19) ప్రేమ వివాహం చేసుకున్నారు.అప్పటి నుంచి మాదాపూర్లోనే నివాసముంటున్నారు.

హరిబాబు ప్రభుత్వ ఆస్పత్రిలో ఒప్పంద పద్ధతిలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు.వైష్ణవి రీల్స్ చేస్తూ యూట్యూబ్ ఛానల్ నడిపిస్తోంది. గత కొద్దిరోజులుగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం వేకువజామున 4 గంటలకు వైష్ణవిపై హరిబాబు కత్తితో దాడి చేశాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు.ఉదయం కుటుంబసభ్యులు చూసేసరికి రక్తపుమడుగులో వైష్ణవి పడి ఉంది. పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఉత్సాహంగా క్రీడా పాఠశాల ప్రవేశాల ఎంపికలు





మేకార్తి దినపత్రిక మార్చి 17 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్

సిద్దిపేట జిల్లా సిద్దిపేట మండలంలోని కె వి ఆర్ ఎస్ జెడ్ పి హెచ్ ఎస్ చింతమడకు పాఠశాల మైదానంలో సిద్దిపేట రూరల్ మండల స్థాయి క్రీడా పాఠశాల నాలుగవ తరగతి ప్రవేశాల ఎంపిక పోటీలను మండల విద్యాధికారి కొత్త రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా రాణించి క్రీడా పాఠశాలకు ఎంపిక కావాలని కొనియాడారు. ఎంపికలో 17 మంది విద్యార్థులు హాజరు కాగా మంచి ప్రతిభ చూపించిన 7 గురు విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మోత్కులత శంకర్ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎర్వ అశోక్ లు కర్రోళ్ల వెంకటస్వామి గౌడ్, నవీన్ పాఠశాల ఉపాధ్యాయులు అజీజ్, రాందాస్, సత్తయ్య, రాజు, శ్రీహరి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, సుమిత్ర, మనీష, నరేష్,నిశాంక్ గౌడ్, లీలా ఆనంద్, లక్ష్మణ్,రేణుక, హరి కృష్ణ, కిషోర్,స్వాతి,గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ టిమ్స్ ప్రారంభానికి సిద్ధం

మేకిర్తి దినపత్రిక మార్చి 17,విజయ్ మోహన్ రెడ్డి కరీంనగర్ రూరల్ రిపోర్టర్.




తెలంగాణ ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేస్తూ, హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో 1000 పడకల సామర్థ్యంతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించింది. ఉగాది నాటికి ఈ ఆసుపత్రిని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. గుండె, అవయవ మార్పిడి వంటి సూపర్ స్పెషాలిటీ సేవలు అందించేందుకు అవసరమైన వైద్యులను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విభాగాలలో టిమ్స్‌ను ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## 39 వ డివిజన్ లో గత కొన్ని సంవత్సరాలనుండి రాని నల్లాల గురించి కాలని వాసులతో చర్చించిన 39వ డివిజన్ కార్పొరేటర్





మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్.మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 17.

39 వ డివిజన్ లోని వరసిద్ధి వినాయక కాలనిలో గత కోన్ని సంవత్సరాలుగా కొందరికి మున్సిపల్ నల్ల రాని విషయం గూర్చి విన్నవించగా ఈ రోజు అధికార్లు డీ ఈ దేవందర్ గారు లైన్ మేన్ రవీందర్ గార్లకు కాలనీ ప్రజలతో కలిసి వివరించడం జరిగింది అలాగే భగీరథ కాలని కింది ఏరియాలో కొందరికి మంచినీటి పైప్ లైన్ లేక ఇబ్బందులు పడుతున్నారని అక్కడి ప్రజలతో చూపెట్టి త్వరగా పరిష్కారం చేయాలనీ కోరడం జరిగింది తప్పకుండా చేపిస్తామని అధికారులు చెప్పిన సందర్భంగా వారికీ ధన్యవాదములు తెలియజేస్తున్నాం మీ తమ్ముడు సేవకుడు మాసం గణేష్ బీజేపీ కార్పొరేటర్
39వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్

## నూతన దంపతులను ఆశీర్వదించిన స్నేహితులు



మేకార్తి దినపత్రిక మార్చి 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట పట్టణ కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముత్యాల యాదమ్మ-యాదగిరి కూతురు వివాహము ఆర్ఎస్ మెట్రో గార్డెన్ లో ఘనంగా జరిగినది. ఈ వివాహానికి యాదగిరి చిన్నటి మిత్రులు బుట్టి సత్యనారాయణ, బచ్చు మురళి , కర్రోల నవజీవన్, అమరేందర్, యాదయ్య, లింగం, పుష్ప, లలిత, భాగ్య లక్ష్మి, వినోద, తదితరులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

# మంత్రి తుమ్మలతో కొత్తగూడెం జిల్లా కలెక్టర్ భేటీ

- కలెక్టర్ కు మంత్రి తుమ్మలకీలక ఆదేశాలు
- నవమికి భద్రాచలంకు సీఎం రేవంత్ రాక
- సీఎం చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ పనులకు శంకుస్థాపన
- భక్తుల సేవలో ప్రభుత్వం నినాదంతో సేవలు
- ఉగాది నాటికి కొత్తగూడెం-భద్రాద్రి ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి
- భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశం
- సీతారామ డిస్ట్రిబ్యూటరీ పనులు పూర్తి చేయాలి
- యాతాలకుంట టన్నెల్ పనులు వేగవంతం
- 50,000 ఎకరాలు సాగులోకి తీసుకురావాలి
- పాండురంగాపురం మల్కానగిరి రైల్వే లైన్ మంజూరు
- ఫస్ట్ పేజీలో సారపాక వరకు భూ సేకరణ పూర్తి చేయాలి
- రైల్వే లైన్ తో భద్రాద్రి పర్యాటకం, బిపిఎల్ వాటర్ ప్లాంట్లకు ప్రయోజనం
- భద్రాచలం జిల్లాలో ఎయిర్పోర్ట్ కు అనుకూల భూమి గుర్తించండి
- కొత్తగూడెం భువనగిరి రహదారిలో భద్రాద్రి పెండింగ్ పనులు పూర్తి చేయాలి
- ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ సబ్సిడీ
- రైతులకు అవగాహన కల్పించాలి

- భద్రాద్రి అభివృద్ధిపై మంత్రి తుమ్మల ఫోకస్



మేకార్తి దినపత్రిక
వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు తోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ భేటీ అయ్యారు. భద్రాద్రి జిల్లా సమగ్ర అభివృద్ధికి మంత్రి తుమ్మల కీలక దిశానిర్దేశం చేశారు. మంత్రితో జిల్లా కలెక్టర్ భేటీలో పలు కీలక భద్రాద్రి రామాలయ అభివృద్ధి పనుల పునర్నిర్మాణం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, సాగునీటి పనులు, భూసేకరణ, రైల్వే లైన్ పనులు, పర్యాటక అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.నవమి సందర్భంగా సీఎం రేవంత్ రాక....శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనకు రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. భద్రతా ఏర్పాట్లు, రవాణా, భక్తులకు సౌకర్యాలు, వసతి తదితర అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల సేవలో ప్రభుత్వం అనే నినాదంతో ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. సకల సౌకర్యాలతో కళ్యాణం వీక్షించేలా ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. తొలి విడతలో రూ.100 కోట్లతో భద్రాద్రి ఆలయ పనులకు శంకుస్థాపన....భద్రాచలం ఆలయ అభివృద్ధిలో భాగంగా 300 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని తొలి విడతలో సుమారు రూ.100 కోట్ల వ్యయంతో చేపట్టనున్న భద్రాద్రి ప్రాకారం నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రి జిల్లాకు రానున్న నేపథ్యంలో కొత్తగూడెం నుంచి భద్రాచలం వరకు డివైడర్లు ,సెంటర్ లైటింగ్, పూల మొక్కలు సుందరీకరణ పనులు ఉగాది నాటికి పూర్తి చేసేలా ముమ్మరంగా చేపట్టాలన్నారు. సీతారామ డిస్ట్రిబ్యూటరీ భూసేకరణ త్వరితగతిన పూర్తి.....జిల్లాలో సాగునీటి విస్తరణకు కీలకమైన సీతారామ డిస్ట్రిబ్యూటరీ పనులకు అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. భూసేకరణ పూర్తయితే ప్రాజెక్టు పనులు వేగవంతమై రైతులకు త్వరగా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులో యాతాలకుంట టన్నెల్లో మిగిలిన సుమారు 100 మీటర్ల పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 50 వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. పాండురంగాపురం మల్కాన్ గిరి రైల్వే లైన్కు ప్రాధాన్యం.....భద్రాద్రి అభివృద్ధికి కీలకమైన పాండురంగాపురం మల్కానగిరి రైల్వే లైన్కు అనుమతి లభించిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో సారపాక వరకు భూ సేకరణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.పర్యాటకాభివృద్ధికి రైల్వే లైన్ కీలకం...ఈ రైల్వే లైన్ పూర్తయితే దక్షణ అయోధ్యగా ఉన్న భద్రాద్రి ప్రాంతంలో సాంస్కృతిక శోభ వెల్లి విరుస్తుందని, పర్యాటక రంగానికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం లభిస్తుందని మంత్రి తెలిపారు. అలాగే జిల్లాలో కీలకంగా ఉన్న బిపిఎల్ , హెవీ వాటర్ ప్లాంట్ల, కు కూడా రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్లో ఉన్న భూసేకరణ త్వరితగతిని పూర్తిచేసేలా చూడాలన్నారు.భద్రాచలం జిల్లాలో ఎయిర్పోర్ట్కు అనుకూల భూమి గుర్తింపు...భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు చోట్ల విమానాశ్రయాలు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని అక్కడ ఏర్పోర్ట్ అథారిటీ ఆప్రాంతాలను తిరస్కరించిందని, భద్రాచలం, కొత్తగూడెం, మధ్య ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అనుకూలమైన భూమిని గుర్తించాలని మంత్రి కలెక్టర్ను ఆదేశించారు. దీనిపై సంబంధిత శాఖలు సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సూచించారు.కొత్తగూడెం భువనగిరి రహదారిలో పెండింగ్ పనులు పూర్తి....కొత్తగూడెం భువనగిరి రహదారి పరిధిలో భద్రాద్రి జిల్లాలో ఉన్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ రహదారి అభివృద్ధి వల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడి వ్యాపార కార్యకలాపాలు పెరుగుతాయని తెలిపారు.ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన....రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఆయిల్ పామ్ సాగుకు అందిస్తున్న సబ్సిడీలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మంత్రి తుమ్మల సూచించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధికి సంబంధించిన ఈ కీలక ప్రాజెక్టుల అమలుపై అధికారులతో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు

# పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

- పోలీస్ అధికారులు,కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు






మేకార్తి దినపత్రిక
జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న నాయా లు,కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు.ఏవైనా సందేహాలు తలెత్తితే డీసిఆర్బీ అధికారులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు.కేసు నమోదయినప్పటి నుండి పరిష్కారం అయ్యే వరకు ప్రతీ విషయాన్ని ఆన్లైన్లో పొందుపరిచాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు.ఆన్లైన్లో పొందుపరిచే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటి సెల్ సహకారం తీసుకోవాలని అన్నారు.5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కేసులకు సంభందించిన ఫైళ్ళను క్రమపద్దతిలో అమర్చుకోవాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు,డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు సోయం వీరభద్రం,





మేకార్తి దినపత్రిక
అశ్వరావుపేట మండలం తిరుమలకుంట గ్రామంలో గెడ్డం పుల్లారావు -లక్ష్మీకాంత దంపతుల కుమారుడు వెంకటసత్య నారాయణ-మాధవిల వివాహము నకు హాజరు అయి నుతన వధువరులను ,ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం ,అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో పెద్దారపు వెంకటేశ్వరరావు దశదిన కర్మలో పాల్గోని చిత్రపటానికి పుష్పాంజలి ఘాటించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం,ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గం మండల అధ్యక్షులు జుజ్జూరి వెంకన్నబాబు, పానుగంటి చెన్నారావు, లక్ష్మణరావు ,మాడి ముత్యాలరావు,పానుగంటి సాయి,చింధిరాలా శ్రీకాంత్, మడకం.ముత్యాలరావు,బొల్లుకొండ చెన్నారావు,జుజ్జూరి సత్యనారాయణ, కొనకళ్ల శ్రీనివాసరావు, పెద్దారపు నాగరాజు,పెంట్లాం సర్పంచ్ కారం శివ,పెంకి వెంకటేశ్వర్లు,ఎలికే శ్రీను,సున్నం.రామలక్ష్మయ్య కురపాటి నరేష్, బత్తుల చెన్నారావు,తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



మేకార్తి దినపత్రిక
అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు పెద్దరపు నాగరాజు ,తండ్రి పెద్దరపు కోటేశ్వరరావు,దశదినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు, కోనేరు చిన్ని , పొట్ట రాజులు, నందమూరి సురేష్, రమణ చెరుకూరి రవి, కొత్తూరి వెంకటేశ్వరావు,సత్యనారాయణ, మాజీ సర్పంచ్ లు బైటి రాజేష్, వాడే నాగరాజు, చిన్నం రామకృష్ణ, చెల్లా రమేష్ ,దార బాబు, చంద్రరావు,సత్తి ,తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



మేకార్తి దినపత్రిక
అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామంలో గెడ్డం పుల్లారావు - లక్ష్మీకాంత దంపతుల కుమారుడు వెంకట సత్యనారాయణ(సతీష్) -మాధవి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసిన బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జుజ్జూరి వెంకన్న బాబు, మాజీ సర్పంచ్ పొట్ట రాజులు, బైటి రాజేష్, గాదెగోని వెంకటేష్ గౌడ్, బొల్లుకొండ చెన్నారావు,కొనకల్ల శ్రీను,సున్నం రామ, లక్ష్మయ్య, జుజ్జూరి సత్యనారాయణ, పానుగంటి లక్షణరావు,మడకం ముత్యాలరావు,భూబత్తుల చెన్నారావు,పానుగంటి వీరభద్రం, పానుగంటి చెన్నా ,చిందిరాల శ్రీకాంత్, నాగుల సాయి, పానుగంటి వంశీ,నారం నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు,

మేకార్తి దినపత్రిక
అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామంలో గెడ్డం పుల్లారావు-లక్ష్మీకాంత దంపతుల కుమారుడు సతీష్ వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం అదే గ్రామంలో పానుగంటి చెన్నారావు - మహాలక్ష్మి దంపతుల మనవడి (వేణుబాబు - సాహిత్య దంపతుల కుమారుడి) మొదటి పుట్టినరోజు వేడుక ఇటీవల జరిగినది వారి నివాసానికి వెళ్లి చిన్నారిని ఆశీర్వదించిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు,ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జుజ్జూరి వెంకన్న బాబు,మాజీ ఎంపీటీసీ నారం నాగలక్ష్మి,తాటి ప్రదీప్ చంద్ర,మండవ సత్య,బొల్లికొండ చెన్నారావు,సున్నం రామలక్ష్మ య్య,కొనకళ్ళ శ్రీను, సత్యనారాయణ,లక్ష్మణ్ రావు,మడకం ముత్యాలరావు, భూబత్తుల చెన్నారావు,పానుగంటి వీరభద్రం,చెన్నా,చిందిరాల శ్రీకాంత్,నాగుల సాయి,పానుగంటి వంశీ ,తదితరులు ఉన్నారు.

# మల్లారెడ్డిపేటలో గ్రామ కంఠం భూమిపై డీపీవో విచారణ...

మేకార్తి దినపత్రిక మార్చి17 గంభీరావుపేట మండల రిపోర్ట్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో గ్రామ కంఠం భూమిపై డీపీవో (జిల్లా పంచాయతీ అధికారి) షర్ఫుద్దీన్ విచారణ నిర్వహించారు. గ్రామ కంఠం భూమి ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత రికార్డులను పరిశీలించిన డీపీవో షర్ఫుద్దీన్ , భూమి సరిహద్దులను గుర్తించి వివరాలు సేకరించారు. గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామ అవసరల కోసం గ్రామ కంఠం భూమి ని వినియోగించలని, గ్రామ ప్రజల సామూహిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ భూమిని ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామ కంఠం భూమిలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, , క్రీడా మైదానాలు వంటి సదుపాయాలను ఏర్పాటు చేయడం ద్వారా గ్రామ ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు.గ్రామ కంఠం భూమిపై ఎలాంటి అక్రమాలు ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు .ఇక్కడ ఎంపీఓ శరత్, తదితరులు ఉన్నారు

# మంత్రి తుమ్మలతో కొత్తగూడెం జిల్లా కలెక్టర్ భేటీ

- కలెక్టర్ కు మంత్రి తుమ్మలకీలక ఆదేశాలు
- నవమికి భద్రాచలంకు సీఎం రేవంత్ రాక
- సీఎం చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ పనులకు శంకుస్థాపన
- భక్తుల సేవలో ప్రభుత్వం నినాదంతో సేవలు
- ఉగాది నాటికి కొత్తగూడెం- భద్రాద్రి ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి
- భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశం
- సీతారామ డిస్ట్రిబ్యూటరీ పనులు పూర్తి చేయాలి
- యాతాలకుంట టన్నెల్ పనులు వేగవంతం
- 50,000 ఎకరాలు సాగులోకి తీసుకురావాలి
- పాండురంగాపురం మల్కానగిరి రైల్వే లైన్ మంజూరు
- ఫస్ట్ పేజీలో సారపాక వరకు భూ సేకరణ పూర్తి చేయాలి
- రైల్వే లైన్ తో భద్రాద్రి పర్యాటకం, బిపిఎల్ వాటర్ ప్లాంట్లకు ప్రయోజనం
- భద్రాచలం జిల్లాలో ఎయిర్పోర్ట్ కు అనుకూల భూమి గుర్తించండి
- కొత్తగూడెం భువనగిరి రహదారిలో భద్రాద్రి పెండింగ్ పనులు పూర్తి చేయాలి
- ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ సబ్సిడీ
- రైతులకు అవగాహన కల్పించాలి
- భద్రాద్రి అభివృద్ధిపై మంత్రి తుమ్మల ఫోకస్

మేకార్తి దినపత్రిక

వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు తోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ భేటీ అయ్యారు. భద్రాద్రి జిల్లా సమగ్ర అభివృద్ధికి మంత్రి తుమ్మల కీలక దిశానిర్దేశం చేశారు. మంత్రితో జిల్లా కలెక్టర్ భేటీలో పలు కీలక భద్రాద్రి రామాలయ అభివృద్ధి పనుల పునర్నిర్మాణం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, సాగునీటి పనులు, భూసేకరణ, రైల్వే లైన్ పనులు, పర్యాటక అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**నవమి సందర్భంగా సీఎం రేవంత్ రాక....**

శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనకు రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. భద్రతా ఏర్పాట్లు, రవాణా, భక్తులకు సౌకర్యాలు, వసతి తదితర అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.



భక్తుల సేవలో ప్రభుత్వం అనే నినాదంతో ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. సకల సౌకర్యాలతో కళ్యాణం వీక్షించేలా ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

**తొలి విడతలో రూ.100 కోట్లతో భద్రాద్రి ఆలయ పనులకు శంకుస్థాపన....**

భద్రాచలం ఆలయ అభివృద్ధిలో భాగంగా 300 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని తొలి విడతలో సుమారు రూ.100 కోట్ల వ్యయంతో చేపట్టనున్న భద్రాద్రి ప్రాకారం నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రి జిల్లాకు రానున్న నేపథ్యంలో కొత్తగూడెం నుంచి భద్రాచలం వరకు డివైడర్లు ,సెంటర్ లైటింగ్, పూల మొక్కలు సుందరీకరణ పనులు ఉగాది నాటికి పూర్తి చేసేలా ముమ్మరంగా చేపట్టాలన్నారు.

**సీతారామ డిస్ట్రిబ్యూటరీ భూసేకరణ త్వరితగతిన పూర్తి.....**

జిల్లాలో సాగునీటి విస్తరణకు కీలకమైన సీతారామ డిస్ట్రిబ్యూటరీ పనులకు అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. భూసేకరణ పూర్తయితే ప్రాజెక్టు పనులు వేగవంతమై రైతులకు త్వరగా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులో యాతాలకుంట టన్నెల్లో మిగిలిన సుమారు 100 మీటర్ల పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 50 వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**పాండురంగాపురం మల్కాన్ గిరి రైల్వే లైన్కు ప్రాధాన్యం.....**

భద్రాద్రి అభివృద్ధికి కీలకమైన పాండురంగాపురం -- మల్కానగిరి రైల్వే లైన్కు అనుమతి లభించిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో సారపాక వరకు భూ సేకరణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

**పర్యాటకాభివృద్ధికి రైల్వే లైన్ కీలకం...**

ఈ రైల్వే లైన్ పూర్తయితే దక్షణ అయోధ్యగా ఉన్న భద్రాద్రి ప్రాంతంలో సాంస్కృతిక శోభ వెల్లి విరుస్తుందని, పర్యాటక రంగానికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం లభిస్తుందని మంత్రి తెలిపారు. అలాగే జిల్లాలో కీలకంగా ఉన్న బిపిఎల్ , హెవీ వాటర్ ప్లాంట్ల, కు కూడా రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్లో ఉన్న భూసేకరణ త్వరితగతిని పూర్తిచేసేలా చూడాలన్నారు.భద్రాచలం జిల్లాలో ఎయిర్పోర్ట్కు అనుకూల భూమి గుర్తింపు...భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు చోట్ల విమానాశ్రయాలు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని అక్కడ ఏర్పోర్ట్ అథారిటీ ఆప్రాంతాలను తిరస్కరించిందని, భద్రాచలం, కొత్తగూడెం, మధ్య ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అనుకూలమైన భూమిని గుర్తించాలని మంత్రి కలెక్టర్ను ఆదేశించారు. దీనిపై సంబంధిత శాఖలు సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సూచించారు.కొత్తగూడెం భువనగిరి రహదారిలో పెండింగ్ పనులు పూర్తి..కొత్తగూడెం భువనగిరి రహదారి పరిధిలో భద్రాద్రి జిల్లాలో ఉన్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ రహదారి అభివృద్ధి వల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడి వ్యాపార కార్యకలాపాలు పెరుగుతాయని తెలిపారు.

**ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన....**

రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఆయిల్ పామ్ సాగుకు అందిస్తున్న సబ్సిడీలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మంత్రి తుమ్మల సూచించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు జిల్లా అభివృద్ధికి సంబంధించిన ఈ కీలక ప్రాజెక్టుల అమలుపై అధికారులతో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు

## జూలూరుపాడు మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు .

మేకార్తి దినపత్రిక



వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం బేతాలపాడు గ్రామ పంచాయతీలోనీ పంతులుతండాలో ధరావత్ కమ్లిగ్ మృతి చెందగా కుటుంబాన్నిపరామర్శించారు బేతాలపాడు గ్రామ పంచాయతీలోనీ టాక్య తండాలో గుగులోత్ దేశ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారుఈ కార్యక్రమంలో వారి వెంట బేతాలపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ గూగులోత్ సునీత మహేష్, సొసైటీ మాజీ డైరెక్టర్ రెడ్డిబోయిన రాము, స్థానిక నాయకులు ధరవత్ రాంచందర్, బానోత్ బిక్కు, గుగులోత్ బిచ్చు, తదితరులు నాయకులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## అశ్వరావుపేట నియోజకవర్గం లో పాలు కార్యక్రమాలు లో పాల్గొన్నా బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం

మేకార్తి దినపత్రిక



అశ్వరావుపేట మండలం తిరుమలకుంట గ్రామం లో గెడ్డం పుల్లారావు -లక్ష్మీకాంత దంపతుల కుమారుడు వెంకటసత్యనారాయణ మాధవిల వివాహము కి హాజరు అయ్యి నుతన వధువరులను ,ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామం లో పెద్దారపు వెంకటేశ్వరరావు దశదిన కర్మలో పాల్గోని చిత్రపటానికి పుష్పాంజలి ఘూటించిన జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం .ఈ కార్యక్రమం లో అశ్వరావుపేట నియోజకవర్గం మండల అధ్యక్షులు జుజ్జూరి వెంకన్నబాబు,పానుగంటి చెన్నారావు,లక్ష్మణరావు మాడి ముత్యాలరావు,పానుగంటి సాయి,చింధిరాలా శ్రీకాంత్, డకం.ముత్యాలరావు,బొల్లుకొండ చెన్నారావు,జుజ్జురి సత్యనారాయణ, కొనకళ్ల శ్రీనివాసరావు, పెద్దారపు నాగరాజు,పెంట్లాం సర్పంచ్ కారం శివ,పెంకి వెంకటేశ్వర్లు,ఎలికే శ్రీను,సున్నం.రామలక్ష్మయ్య కురపాటి నరేష్, బత్తుల చెన్నారావు పలువురు పాల్గొన్నారు

## ప్రజావాణిలో 114 దరఖాస్తులు..

మేకార్తి దినపత్రిక

(నమస్తే ఇందూర్) కామారెడ్డి మార్చ్ 16:



ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్లోని 25వ నంబర్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో లోకల్ బాడీ అదనపు కలెక్టర్ మధుమోహన్ పాల్గొని దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన దరఖాస్తుదారుల నుండి వచ్చిన వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు.ప్రజల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 114 వచ్చాయని , అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సీఈఓ చందర్, (ఏ.ఓ.) జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

**పోలీస్ అధికారులు,కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

మేకార్తి దినపత్రిక

కొత్తగూడెం :జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్ హెచ్ ఓలు,కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.న్యాయాధికారుల తో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు.ఏవైనా సందేహాలు తలెత్తితే డీసిఆర్బీ అధికారులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు.కేసు నమోదయినప్పటి నుండి పరిష్కారం అయ్యే వరకు ప్రతీ విషయాన్ని ఆన్లైన్లో పొందుపరిచాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు.ఆన్లైన్లో పొందుపరిచే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటి సెల్ సహకారం తీసుకోవాలని అన్నారు.5ూ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కేసులకు సంభందించిన ఫైళ్ళను క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి



బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు,డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్సియల్ మైనర్లపై జరుగు నేరాలపై సమావేశం..



మేకార్తి దినపత్రిక

మద్నూర్ మండలం లోని పెద్ద ఎకలారా సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్సియల్ మైనర్లపై జరుగు నేరాలు ప్రేమలు మోసాలు సైబరు నేరాలు,వేసవి కాలంలో తీసుకోవలిసిన జాగ్రత్తలు వివిధ సామజిక అంశములపై కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ ఆదేశానుసారం మద్నూర్, సబ్-ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి చూచన మేరకు పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం షి.టీమ్.నం.(8712686094) సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని మంచి లక్ష్యంతో చదువు కోవాలని ఏచిన్న పొరపాటు చేసిన జీవితాలు నాశనం అవుతాయని.తల్లి తండ్రులు చెప్పినట్టు వినాలని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ యు.శేషరావు పిసి.సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్.స్వప్న మేడం హెడ్ కానిస్టేబుల్ ఈ శ్రీనివాస్ (డబ్ల్యూ.పి.సి.) సుజాత హెచ్.జి. హేమాద్రి షి టీమ్.సభ్యులు పి.సి. అనిల్ (డబ్ల్యూ.పి.సి.) పార్వతి మేడం ఉపధ్యాయు బృందం విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సిద్ధుల గుట్టపై ప్రత్యేక పూజలు అన్న ప్రసాదం

మేకార్తి దినపత్రిక

ఆర్మూర్ పట్టణంతో ఎంతో ప్రసిద్ధమైన పుణ్యక్షేత్రం శ్రీనవనాథుల సిద్ధులగుట్ట. ఉదయం నుండే భక్తులు గుట్టపైకి అధిక సంధిలో వచ్చేసి విలయంలో పంచామృతాలతో బిల్వపత్రులతో అభిషేకాలు నిర్వహించి రామాలయం, దుర్గామాతా, దత్తాత్రేయ, అయ్యప్ప, ఎల్లమ్మ తల్ల్లి పిలకలు, స్థంభం వద్ద హనుమాన్ దారాల ఆలయాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నందశ్వర మహారాజ ఆధ్వర్యంలో రామాయింది. నుండి కోనేరు వరకు తిరిగి రామాలయం వరకు స్వామివారి పునాసేవ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భజన భక్తులు భక్తిపాట లు పాటుకుంటూ నృత్యాలు చేస్తూ హనుమాన్ మాలాధార విర్ఘములు కూడా స్వామి వారి నమస్మరణ చేస్తూ వృల్యులు చేశారు.అన్నదాతలు సునీత- మగ్గప్రసాద్ గాడ్ దంపతుల కుమారుడు





రుద్రాన్స్ గాడ్-ఆర్మూల్ వీయిని సాయి సందీప్, నిజామబాద్ పిన్నిక రత్నంట్య - ఇమ్మాల్ శ్రీగఉందివ్వ - వినితారెడ్డి దంపతులు (ఆస్ట్రేలియా). వీరు వీరి కుటుంబ సభ్యులు గుట్ట పైకి విచ్చేసిన భక్తం లందరికి అన్నప్రసాయాన్ని అందజేసారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందుం కలగకుండా ఆలయకమిటి వారు, అన్ని ఏర్పాట్లు చేశారు. ఇ ట్టి కార్యక్రమంలో- బి. సుమన్, పి.సి.గంగారెడ్డి, కోడిసెల మల్లయ్య, చరపరెడ్డి, జిమ్మ రవి- సంధ్య, యిట్టు శంకర్, చందేసి శ్రీనివాస్, ప్రశాతాబాజ్, శాంతం మండల- మురళి, హజారీ పలీష్, అలిశెట్టి నరేష్, రాముజాడే, హనుమాన్ మాల ధర స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# దమ్మపేట మండల ఎస్సి సెల్ అధ్యక్షులుగా తనగాల.తిరుపతిరావు

మేకార్తి దినపత్రిక



నియామకపత్రం అంధజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ సి సెల్ విభాగ అధ్యక్షులు రవికుమార్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట ఎస్సి సెల్ అధ్యక్షులుగానియమించిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్సి విభాగం జిల్లా అధ్యక్షులు చింతిరేల.రవికుమార్ .ఈ సంధర్భంగా తిరుపతిరావు మట్లాడుతు నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన రవికుమార్ కి ప్రత్యేక ధన్యవాదములు అలానే ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల.రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి , మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ కి ఎంపీ. రామసహాయం రఘు రాంరెడ్డికి డీ.సీ.సీ జిల్లా అధ్యక్షులు తోట.దేవి ప్రసన్న కి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె.ఆదినారాయణకి ధన్యవాదములు తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బూసి.పాండురంగా ములకలపల్లి ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పాలకుర్తి. రవి .అశ్వారావుపేట మండల ఎస్సి సెల్ అధ్యక్షులు తగరం. రాజేష్ .అన్నపురెడ్డి పల్లి ఎస్సి సెల్ మండల అధ్యక్షులు యాదాల. వెంకన్న చంద్రుగొండ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు చాపలమడుగు. రాములు తదితరులు పాల్గొన్నారు

# చిల్లరేగిన మంటల్లో బైక్ పూర్తిగా కాలిపోయింది

మేకార్తి దినపత్రిక



వాంకిడి మండల కేంద్రంలో బైక్ కు అగ్ని ప్రమాదం పూర్తిగా దగ్ధం సోమవారం రోడ్డుపై నిలిపి ఉంచిన బైకుకు అకస్మాత్తుగా మంటలు అంటుకొని పూర్తిగా దగ్ధమైంది ఈ ఘటనతో స్థానికులు భయభ్రాంతులను పరుగులు తీశారు మంటలు వేగంగా వ్యాపించడంతో వాటిని ఆర్పేందుకు ప్రయత్నించారు. ఫలితం లేకపోయింది బైక్ మంటలు ఎలా చెలరేగాయని దానిపై ఇంకా స్పష్టత రాలేదు ఈ ఘటనతో అక్కడే కొంతసేపు ఉధృత పరిస్థితి నెలకొంది

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మడే పూర్ణిమ

**- ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ**

మేకార్తి దినపత్రిక

ములుగు జిల్లా మంగపేట మండలం నర్సాయిగూడెంలో కురుసం రాంబాబు ఉమామహేశ్వరీ దంపతుల కుమారుడు కార్తీక్ వివాహము అనుష్కతో ఆదివారం నాడు జరిగినది.ఈ వివాహానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ మరియు ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడ బిక్షపతి హాజరైనారు వధూవరులను ఆశీర్వదించి వివాహ బంధం ద్వారా ఒక్కటైన వారిని శుభాకాంక్షలు తెలియజేస్తూ సమాజంలో ఆదర్శ దంపతులుగా నిలవాలని ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలతో పాటు విద్య విజ్ఞానంతో ముందడుగు వేయాలని ఉన్నత చదువులు ఉద్యోగాలు స్థిరపడాలని ఆకాంక్షించారు వీరితోపాటు ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ టిడిపి రాష్ట్ర నాయకులు ధరావత్ దేవా నాయక్ సీతక్క యువసేన ములుగు జిల్లా అధ్యక్షులు చర్చ రవీందర్ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు సిద్ధమైన సురేందర్ మాజీ ఎంపిటిసి మంకిడి నర్సయ్య మొదలగువారు పాల్గొన్నారు.

# శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ.

మేకార్తి దినపత్రిక మార్చి 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ



సిద్దిపేట జిల్లా విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం నూతన భవనములో విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం జిల్లా అధ్యక్షుడు భూర్గోజు బాల బ్రహ్మము మాజీ సర్పంచ్ అధ్యక్షతన పెందోట సుధీర్ కుమార్ చారి ఎంఏ జ్యోతిష్య సిద్ధాంతి హుస్నాబాద్ దృక్ గణిత పద్ధతిలో రూపొందించబడిన శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగాన్ని డాక్టర్ నరసింహ చార్యులు కరకమలములచే అర్చక పురోహితుల అర్శద్వానాల మధ్య ఆవిష్కరించడం జరిగింది . ఈ పంచాంగం ప్రజలకు అర్చకులకు పురోహితులకు అన్ని రకాల ఉపయోగపడే పద్ధతిలో రూపొందించడం జరిగింది సిద్ధాంత ని విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం సిద్దిపేట జిల్లా స్వర్ణ కంకణముతో జ్యోతిర్వాస్తు రత్నా బిరుదుతో ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకార సంఘం నాయకులు చొప్పదండి చంద్రశేఖర చార్యులు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ రాష్ట్ర హక్కుల సంఘం అధ్యక్షుడు కొత్తపెల్లి సత్యనారాయణ చారి జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోట ప్రభాకరాచారి ఉపాధ్యక్షులు పెందోట విష్ణుమూర్తి చారి బ్రహ్మానంద చారి గౌరవాధ్యక్షులు పెందోట రాఘవాచారి కొత్తపల్లి శంకరాచారి కోశాధికారి దయాకరాచారి పెందోట భాస్కరాచారి తిరుపతయా చార్యులు శ్రీనివాస్ ఆచారి నరసింహ చారి నాగరాచారి ఆచారి గారు జిల్లా నాలుగు మూలల నుండి అర్చక పురోహితులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది కార్యక్రమాన్ని జయప్రదం చేసిన అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి





**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**- వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన మహిళలు, ఉద్యోగులకు సన్మానం**

మేకార్తి దినపత్రిక ,మార్చి -17 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి.. కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన మహిళలు, ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మహిళలు ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. పోషకాహారం తీసుకోవాలని, వ్యాయామం, యోగా చేయాలని తెలిపారు. ప్రతి మహిళా కనీసం 20 మంది మహిళలకు మద్దతుగా నిలవాలని ఆకాంక్షించారు. తాము విధులు నిర్వర్తించే చోట, తమ పరిసర ప్రాంతాల వారికి ఆపద సమయములో భరోసా ఇవ్వాలని సూచించారు. మహిళలు డబ్బును పొదుపు చేయాలని వివరించారు. మహిళల ఆర్థిక అభివృద్ధితో తన కుటుంబం, దేశ వృద్ధి సాధ్యమని తెలిపారు.కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ గీత, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మత్స్య శాఖ అధికారి సౌజన్య, వైద్యాధికారి రజిత, మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి స్వప్న, డీపీహెచ్ఓ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా (రైతు బంధు) వెంటనే విడుదల చేయలి

**- అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్ )**

మేకార్తి దినపత్రిక

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి వెంటనే రైతు భరోసా ఇవ్వాలని,మొక్కజొన్న, ఎర్రజొన్న అన్ని రకాల పంటలకు ఎంఎస్పి మద్దతు అమలు చేయాలని పోడు సాగు చేసుకుంటున్న అందరికీ బట్టలు ఇవ్వాలని పోడు సాగుదారులపై అధికారుల దాడులను నిలిపివేయాలని తదితర పంటలకు కనీస మద్దతు ధరల అమలుచేయాలనీ తదితర డిమాండ్స్ తో అఖిలభారత ఐకృత సంఘం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిమాండ్ తో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి పందూరి వీరబాబు సిపిఎంఎల్ మాస్ లైన్ మండల మండల కమిటీ సభ్యులు ఊకె అప్పారావు కాక వెంకటేష్ మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ రైతాంగం బ్రతుకులు రోజురోజుకూ కష్టతరంగా మారుతున్నాయి. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు సకాలంలో స్పందించడంలో విఫలమవుతున్నాయని దీనివల్ల రైతులు మరింత ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్నారు. ఈ నేపథ్యంలో రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి అఖిల భారత ఐక్య రైతు సంఘం ( ఏఐయుకేఎస్) తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతాంగానికి రైతు భరోసా పెంచి ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి అవసరమైన సమయంలో రైతు భరోసా అందక పంటల పెట్టుబడులకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఈనాటి వరకు కూడా ఇవ్వకపోగా మాటల గారడీతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రులు మోసం చేస్తున్నారని అన్నారు ప్రభుత్వం వెంటనే ఇప్పటికైనా రైతు భరోసా (రైతు బంధు) విడుదల చేయలని అన్నారు వర్షాకాలం సీజన్ ముగిసి యాసంగి(రభి) సీజన్ ప్రారంభమై అర్ధకాలం గడిచింది. రైతులు భూములు చదును చేయడం, విత్తనాలు కొనుగోలు చేయడం, ఎరువులు వేసుకోవడం వంటి పనుల కోసం పెద్ద మొత్తంలో పెట్టుబడులు అప్పులు చేసి పెడుతున్నారని అయితే ఈ సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా (రైతు బంధు) ఇప్పటివరకు విడుదల కాలేదని దీనివల్ల రైతులు అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారఅన్నారు కాబట్టి ప్రతి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసాను సకాలంలో విడుదల చేయడం అత్యంత అవసరం. అందువల్ల ప్రస్తుత యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు మూడు సాగుదారులందరికి పట్టాలు





ఇస్తామని చెప్పి ఈనాటి వరకు కూడా పట్టాలు ఇవ్వకపోగా మూడు సాగుదారులపై అటవీ అధికారుల చేత దాడులు చేయిస్తూ వారిపై కేసులు పెడుతూ జైలు పంపిస్తాం దుర్మార్గమైన చర్యలని వారన్నారు పంటలకు కనీస మద్దతు ధరల అమలు గురించి:కేంద్ర ప్రభుత్వం రైతుల పంటలకు కనీస మద్దతు ధరలు (ఎం ఎస్ పి) కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అవి ప్రస్తుత మార్కెట్లో అమలు కావడం లేదు. కేంద్ర ధరల నిర్ణయ కమిషన్ కేవలం ధరలను ప్రకటించడం వరకు మాత్రమే పరిమితమై ఉంది. అమలుకు తగిన యంత్రాంగం లేకపోవడం వల్ల రైతులు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారు.ప్రస్తుతం మొక్కజొన్నకు రూ. 2400/- కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ మార్కెట్లో రూ. 1600/- నుండి రూ. 1700/- వరకు మాత్రమే ధర లభిస్తోంది. దీనివల్ల రైతులు దాదాపు రూ. 1000/- వరకు నష్టపోతున్నారు.అలాగే ఎర్రజొన్నలకు కూడా ప్రకటించిన కనీస మద్దతు ధర అమలు కావడం లేదు. మార్కెట్లో రైతులకు రూ. 3300/- వరకు కూడా సరైన ధర లభించడం లేదు. దీనివల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది.అందువల్ల ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న, ఎర్రజొన్న పంటలను కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకోవాలని మరియు వ్యవసాయ మార్కెట్లలో వెంటనే మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరుతున్నాము.కాబట్టి పై పేర్కొన్న సమస్యలను పరిగణనలోకి తీసుకుని రైతులకు తక్షణమే న్యాయం జరిగే విధంగా తగిన చర్యలు తీసుకోవలసిందిగా మేము అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్ చేస్తుంది అని అన్నారు కార్యక్రమంలో తామరాముడు కుంజ కాంతారావు తెల్లం నాగేష్ రుక్కోల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి సిఐటియు డిమాండ్

మేకార్తి దినపత్రిక

దమ్మపేట : కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులకు వేతనాలు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెడితే అది నమ్మి ఓట్లు వేస్తే పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని అడిగితే ఈ ప్రభుత్వానికి నేరంగా కనబడుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల హైదరాబాద్ ధర్నాకు వెళుతున్న అంగన్వాడి రాష్ట్ర నాయకత్వాన్ని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అక్రమ అరెస్టులు ఖండిస్తూ సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగన్వాడి ఉద్యోగుల ఏ ఒక్క సమస్య పరిష్కారానికి చొరవ చూపలేదని,ఇస్తున్నటువంటి కొద్దిపాటి వేతనాలు కూడా నెలలు తరబడి పెండింగ్లో ఉంటున్నాయని పని భారం మాత్రం విపరీతంగా పెంచి అంగన్వాడీలను మానసికంగా వేధిస్తున్నారని అన్నారు. సమస్యల పరిష్కారానికి పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళటానికి ఆందోళన నిర్వహిస్తుంటే మహిళలు అని చూడకుండా అర్ధరాత్రి ఇండ్ల మీద పడి వేటాడి భయభ్రాంతులకు లోన్ అయ్యేటట్లు అరెస్టుల పర్వం కొనసాగిస్తుందని, గత పాలకులకు పట్టిన గతే కాంగ్రెస్కు పడుతుందని అన్నారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు మాట్లాడుతూ అరెస్టు చేసిన అంగన్వాడి రాష్ట్ర నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఎన్నికల వాగ్దానం మేరకు 18 వేల రూపాయల వేతనం పెంచాలని పెండింగ్ టిఐడిఏలు సెంటర్ హద్దులు గ్రాడ్యుటి డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామకృష్ణ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు సూరమ్మ జ్యోతి రాజ్యలక్ష్మి శాంతి అజిత కవిత వెంకటేశ్వరమ్మ జయ జానకి తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 17 న హైదరాబాద్ లో జరిగే గీత కార్మికుల మహాధర్నా ను జయప్రదం చేయండి..

**- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ పిలుపు**

మేకార్తి దినపత్రిక

కల్లు గీత వృత్తి రక్షణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2026-27 బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద ధర్న చేస్తున్నామని దీనికి జిల్లాలో గీత కార్మికులు తరలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు సైదగౌని వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈరోజు కామారెడ్డి లో జరిగిన సమావేశం లో

మాట్లాడుతూ. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికులకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుందన్నారు. గత సంవత్సరం బడ్జెట్లో 70 కోట్లు మాత్రమే కేటాయించారు అవి కూడా డబ్బులు లేవనే పేరుతో విడుదల చేయలేదు. కేవలం 17 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో నైనా 5 వేల కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది. పెన్షన్ 2 వేల నుండి 4 వేలకు పెంచుతామని, ప్రభుత్వంపై మరింత ఒత్తిడి చేసి హక్కులు సాధించేందుకు రాష్ట్ర కార్యవర్గం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద రేపు జరిగే మహా ధర్నా పూనుకుందని ఈ ధర్నా కు గీత గౌడ కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. డిమాండ్స్ రాష్ట్ర బడ్జెట్ లో కల్లుగీత కార్పొరేషన్ కు 5000 కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలి. కల్లుగీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచాలి. పెండింగ్ ఎక్స్‌గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలి. 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులందరికీ పెన్షన్ ఇవ్వాలి. నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను నెలకొల్పాలి. నేక్లెస్ రోడ్డు లో మూసివేసిన నీరాకేఫ్ ను వెంటనే తెరిపించాలి. నందనములోని ప్రాజెక్ట్ కు తగిన నిధులు కేటాయించి ప్రారంభించాలి. చెట్ల పెంపకానికి సొసైటీకి ఐదు



ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలి. కల్లుగీత సొసైటీలను బలోపేతం చేయాలి. కేంద్ర ప్రభుత్వం సొసైటీ 20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేయాలి. సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి. కల్లులోని పోషకాలను, ఔషధ గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. విద్య, ఉద్యోగం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్, లిక్కర్ షాపుల్లో గౌడులకు 25శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలి. ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం నెలకొల్పాలి. జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలి. కల్లు షాపులపై నార్కోటిక్స్ ఎక్సైజ్ దాడులను అరికట్టాలి. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు వెంకట్ గౌడ్ జిల్లా కార్యదర్శి రాజా గౌడ్, ఉపాధ్యక్షుడు రవీందర్ గౌడ్, స్వామి గౌడ్, సాయ గౌడ్, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 2027జనాభా లెక్కలపై అవగాహన కార్యక్రమం..

మేకార్తి దినపత్రిక

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం రెండవ రోజు సంబంధిత అధికారులకు ట్రైనర్లు డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ కార్యాలయం నుండి డి. వెంకట రమణ వి. రాజ్‌కుమార్ లు పలు అంశాలపై అవగాహన కల్పించారు. 2027 జనాభా లెక్కల నిర్వహణలో భాగంగా సంబంధిత అధికారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనాభా లెక్కల నిర్వహణ విధానం, చట్టపరమైన నిబంధనలు , అధికారుల బాధ్యతల పై వివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా 2027 జనాభా లెక్కల పరిచయం, జనాభా



లెక్కల అధికారుల పాత్ర, చట్టపరమైన నిబంధనలు, నిధుల నిర్వహణ, మానవ వనరుల వినియోగం ప్రచార కార్యక్రమాలపై ట్రైనర్లు వివరించారు. జనాభా గణనకు సంబంధించిన పునాదిని నిర్మించే విధానాలు, భావనలు, నిర్వచనాలు హెచ్.ఎల్.ఓ. అవలోకనం (ప్రశ్నలు 1 నుంచి 34 వరకు) గురించి అధికారులకు శిక్షణ అందించారు. అలాగే సి.ఎం.ఎం.ఎస్. (సెన్సస్ మేనేజ్మెంట్‌డ మానిటరింగ్ సిస్టమ్) పరిచయం చేస్తూ అందులోని మాడ్యూల్స్, (హెచ్.ఎల్.బి.)క్రియేటర్ , లేఅవుట్ మ్యాప్ తయారీ ద్వారా (హెచ్.ఎల్.బి.)కార్వింగ్ విధానం గురించి వివరించారు. సి.ఎం.ఎం.ఎస్. ద్వారా శిక్షణ నిర్వహణ, నియామక లేఖలు , ఐడి కార్డుల తయారీ, ఐడి కార్డు జారీ, లాజిస్టిక్స్ , ప్రింటింగ్ నిర్వహణపై అధికారులకు అవగాహన. కల్పించారు. అదేవిధంగా డేటా ఎంట్రీ మాడ్యూల్‌లో చేయవలసినవి , చేయకూడనివి, గ్రామం/పట్టణం/ఛార్జ్ రిజిస్టర్ల తయారీ, సి.ఎం.ఎం.ఎస్. లో డాష్‌బోర్డ్‌ల వినియోగం వంటి అంశాలపై ట్రైనర్లు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా 2027 జనాభా లెక్కలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అంశాలపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించబడుతున్నదని తెలిపారు. ఈ శిక్షణ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్.డి.ఓ. వీణ, తహసిల్దార్ లు, ఎంపిడిఓ లు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్సీ సబ్సిడీ రుణాలకు ఆహ్వానం

**- మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి కలెక్టర్ అంకిత్**

మేకార్తి దినపత్రిక

:తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్యచరణ ప్రణాళిక 2025-26 ప్రకటించింది. ఈ పథకం ద్వారా షెడ్యూల్డ్ కులాలకు చెందిన యువతీ, యువకులు ఎస్సీ కార్యాచరణ ప్రణాళిక 2025- 26 సంవత్సరానికి గాను బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాల కొరకు ఇవి టూ వీలర్, ఇవి త్రీ వీలర్ సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఐ.ఏ.ఎస్.ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మొత్తం 276 యూనిట్ల గాను రూ.265.28 లక్షల సబ్సిడీతో ప్రణాళికలు తయారు చేసి రూ 1 లక్ష వరకు గాను 90% సబ్సిడీ, రూ.2 లక్షల గాను 80% సబ్సిడీ, రూ. 2 లక్షల నుండి రూ.4 లక్షల వరకు 70% సబ్సిడీతో రూ.4 లక్షలు ఆపైన ఎంచుకోదగిన పథకాలకు 60% సబ్సిడీతో బ్యాంకుల ద్వారా రుణాలను అందజేస్తారని తెలిపారు. స్వయం ఉపాధి పథకాలను ఎంచుకునే వారికి 21 నుండి 50 సంవత్సరాలు లోపు వయసు ఉండాలని వ్యవసాయ అదారిత పథకాలను ఎంచుకునే వారికి 21 నుండి 60 సంవత్సరాలు వయసు ఉండాలని పేర్కొన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి రూ.1,50,000 పట్టణ



ప్రాంతం వారికి రెండు రూ.2,00,000 మించకుండా ఉండాలని పేర్కొన్నారు. కావున అర్హత ఆసక్తి గల అభ్యర్థులు టి జి ఓ బిఎంఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ "స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ ద్వారా ఆధార్ కార్డు, రేషన్ కార్డు ,పాస్ ఫోటో, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రములు, శాశ్వత డ్రైవింగ్ లైసెన్సు ,సదరం సర్టిఫికేట్ అంగవైకల్యం కోటాలో అర్హత కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం సౌరశక్తి సోలార్ పంప్ సెట్ కొరకు కనీసం 2 ఎకరాల భూమి కలిగి ఉండాలి బోర్వెల్ నీటి సదుపాయము కలిగి ఉన్న విధంగా పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరించాలి. ఈవి టూ వీలర్ వాహనాల కోసం ఎస్సీ వ్యవస్థాపకులు గిగ్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది అన్నారు జొమాటో , స్విగ్గి ,రాపిడో, ఊబర్ వంటి క్లైమ్ చేయడానికి సంబంధిత సర్టిఫికెట్లు సమర్పించాలన్నారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు దగ్గర్లో ఉన్న మీసేవ కేంద్రం నందు దరఖాస్తు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ నమోదు ప్రక్రియ మార్చ్ 17 నుండి 24 మార్చి వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అట్టి నమోదు చేసిన ఆన్లైన్ అప్లికేషన్ ఫామ్ హార్డ్ కాపీలని రూం నెంబర్ ఎస్ 1, రెండవ అంతస్తు ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్, ఐ డి ఓ సి కార్యాలయం నందు సమర్పించాలని వారు తెలిపారు.

# బోజేర్వు పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**- విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**

మేకార్తి దినపత్రిక




చెన్నారావుపేట, మార్చి 16 మండల పరిధిలోని బోజేర్వు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 'స్వయం పరిపాలన దినోత్సవం' సోమవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాకుండా పాఠశాల నిర్వహణ బాధ్యతలను అత్యంత క్రమశిక్షణతో నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర రవీందర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలను సృజనాత్మకతను వెలికితీయడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.

# అనాధ మృతదేహానికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్.

మేకార్తి దినపత్రిక



అంత్యక్రియలకు అవసరమైన ఖర్చులను నాయకుడు మాద్రి పృథ్వీరాజ్ గారు ఆర్థిక సహాయం అందించి మానవతా విలువలను చాటారు. పటాన్‌చెరు మండలం ముత్తంగి డివిజన్ పరిధిలోని కర్దనూర్ గ్రామం ఎల్లమ్మ గుడి వద్ద నివసిస్తున్న వృద్ధ దంపతుల్లో ఒకరు అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందగా, ఆయనకు ఎవరూ లేకపోవడంతో స్థానిక కర్ధనుర్ గ్రామస్తులు సహాయం కోరారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఫౌండేషన్ వెంటనే స్పందించి మృతదేహానికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించింది. వృద్ధురాలు మానసిక స్థితి సరిగా లేకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎవరూ ముందుకు రాని సమయంలో ఫౌండేషన్ ముందడుగు వేసి మానవతా సేవను చాటుకోవడం స్థానికులు ప్రశంసించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, అవసర సమయంలో సహాయం అందించిన మాద్రి పృథ్వీరాజ్ గారికి మరియు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మానవత్వమే మతం సేవే మా ధ్యేయంఫౌండేషన్

# రాజ్య సభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు ముదిరాజ్..

మేకార్తి దినపత్రిక



తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేం నరేందర్ రెడ్డిని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి కి రాజ్యసభ సీటు దక్కడం నమ్మకానికి దక్కిన గౌరవం అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని మరోసారి నిరూపితమైందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మాజీ కౌన్సిలర్ గుండ్ల మహేందర్ రెడ్డి, ఇస్నాపూర్ కౌన్సిలర్ సంగనగారి గోపాల్ తదితరులు పాల్గొన్నారు..

# అవెన్యూ హెల్త్ కేర్ క్రికెట్ టోర్నమెంట్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారు. మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్ గారు .

మేకార్తి దినపత్రిక



నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని తాసిల్ గ్రౌండ్లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి ఫైనల్ లో తలపడిన ఇరుజట్లకు కాప్పులు అందజేసి ఆటలో గెలుపు ఓటములు సహజమని ఈరోజు ఓటమి రేపటికి గెలుపుకునాంది అని వారు తెలియజేశారు. గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓడినవారు కృంగిపోకుండా గెలవడానికి కృషి చేయాలనీ తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి. మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్ గారు అనంతరం వారు ఇరు జట్లకు బహుమతులు బహుకరించారు. పటోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారు నగేష్ శెట్కార్ గారు ప్లేయర్స్ కు మేముంటోళ్లు బ్రాడ్జులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవత అనుగ్రహం ఉంటేనే ప్రతి పనిలో విజయం వరిస్తుంది

**- కంఠమహేశ్వర, రేణుక ఎల్లమ్మ దేవత ఉత్సవాలు ప్రారంభం**
**- భక్తిశ్రద్ధలతో తొలిరోజు విశేష అభిషేకాలు...**
**- సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్**

మేకార్తి దినపత్రిక



రేణుక ఎల్లమ్మ దేవత అనుగ్రహం ఉంటేనే చేసే ప్రతి పనిలో విజయం వస్తుందని సర్పంచి తడుక నీరజ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో కంఠమహేశ్వర రేణుక ఎల్లమ్మ దేవత ఉత్సవాలలో తొలి రోజు గౌడ కులస్తులు గ్రామస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో మంగళ హారతులు మేళ తాళాలు డప్పు చప్పులతో మండే ఎండలు సైతం లెక్కచేయకుండా ఇంటింటి నుండి నీటి బిందెలు, పంచ అమృతాలను తీసుకొని రేణుక ఎల్లమ్మ దేవతకు, కంఠ మహేశ్వర స్వామికి వేదమంత్రోత్సవాలతో అభిషేకాలు నిర్వహించారు. మహిళలు పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, జాకెట్ ముక్క, కూడుక, పోకా, ఖర్జూర పండు ఓడి బియ్యం మొక్కులు చెల్లించి తనివి తీరా వేడుకున్నారు. అనంతరం స్థానిక సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఉత్సవాలలో తొలిరోజు మూకుమ్మడిగా భక్తిశ్రద్ధలతో తరలివచ్చి పూజలు నిర్వహించి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు అయ్యారు అన్నారు. రేణుక ఎల్లమ్మ అనుగ్రహం ఉంటేనే పాడి పంటలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో పాటు పిల్లలు సకల విద్యలు రాణిస్తారు అన్నారు. ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లను చేశామన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com